# Rammu rammu bharata veera

Singer: Vijaya Vipanchi

TELUGU

రమ్ము రమ్ము భరతవీర రాష్ట్ర రక్షణమ్ము చేయ
శత్రుమూక దునిమి నీవు క్షాత్ర తేజమొలికించుము

అరివీరుల దునిమాడెడి ఆ పురుషోత్తముని జూచి
అధిగమించు శత్రుసేన హతమును కళ్ళార చూడ ||రమ్ము రమ్ము||

ఒక చంకన బిడ్డ చూడు  ఒక వంకన ఖడ్గమాడు
రణమున రయమున వెళ్ళే హయమున ఝాన్సీని చూడు ||రమ్ము రమ్ము||

జాతి శౌర్యముట్టిపడగ జనుల వీపు తట్టి లేపి
శత్రు గుండె చీల్చునట్టి ఛత్రపతిని వేగ చూడు ||రమ్ము రమ్ము||

విప్లవాగ్ని జ్వాలలనిట విను వీధుల కెగయ జేయ
వీరుడైన సావర్కర్ వీర గీతికలను పాడు ||రమ్ము రమ్ము||

భగత్ సింగ్ ఆజాదుల వీరగతిని గాన్చినావ
మొక్కవోని వారి శౌర్య మెక్కడిదొ చూడ రమ్ము ||రమ్ము రమ్ము||

డాక్టర్ హెడ్గేవార్జీ పరమ పూజ్య గురూజీ
మరిఎందరొ త్యాగధనుల  దారులు ఏర్పరుప చూడ ||రమ్ము రమ్ము||

Generated by Vijayavipanchi